క్లుప్తంగా

కార్యకర్తలకు అండగా ఉంటా

మద్దిరాల : నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు అండగా ఉంటానని బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆరోపించారు. బీజేపీ దేవుడిని అడ్డం పెట్టుకొని ఎన్నికల్లో గెలవాలని చూస్తుందని అన్నారు. ఉద్యమకారుడైన క్యామ మల్లేష్ యాదవ్‌ను వచ్చేనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ. రజాక్, మాజీ సర్పంచ్ కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, వద్దాణం మధుసూదన్, కొలగాని వెంకన్న పాల్గొన్నారు.

ప్రజలను మోసగించిన కాంగ్రెస్

నూతనకల్ : ఆచరణకు సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసగిస్తోందని మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 3న మండల కేంద్రంలో నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు సంకెపల్లి రఘునందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య, చూడి లింగారెడ్డి పాల్గొన్నారు.

మతతత్వాన్ని పెంచి పోషించే బీజేపీని ఓడించాలి



మాట్లాడుతున్న నాయకులు

దురాజ్‌పల్లి : మతతత్వాన్ని పెంచి పోషించే బీజేపీని ఓడించాలని పీవైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్లగొండ నాగయ్య, రవి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల, యువకుల మెదడులో మతతత్వాన్ని, కులతత్వాన్ని పెంచి పోషించడానికి అనేక కుట్రలు పన్నుతుందన్నారు. అందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానం ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు. విద్యార్థులు, యువకులు మేల్కొని మతోన్మాద బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు లింగయ్య, నాగరాజు, ఉమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి

చివ్వెంల : బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని జెడ్పీటీసీ సభ్యుడు భుక్యా సంజీవ్ నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సేవాలాల్ తండా, లక్ష్మణ్ నాయక్ తండా గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, ఉట్కూరి సైదులు, లచ్చిరాం నాయక్ పాల్గొన్నారు.

మహిళల పట్ల గౌరవం కలిగి ఉండాలి



మాట్లాడుతున్న ఎస్‌ఐ మధునాయుడు

మద్దిరాల : ప్రతి ఒక్కరూ మహిళల పట్ల గౌరవ, మర్యాదలు కలిగి ఉండాలని ఎస్‌ఐ మధునాయుడు అన్నారు. ఎస్పీ రాహుల్‌హెగ్డే ఆదేశానుసారం మంగళవారం మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కళాజాతా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూఢ నమ్మకాలను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఇటీవల సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని తెలిపారు. ఎవరైనా అపరిచితులు తమకు ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడిగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. అనుకోకుండా అకౌంట్లలో డబ్బులు పోయినట్లయితే వెంటనే 1930కి డయల్ చేసి తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాజాతా బృందం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి పోరాటం

భానుపురి : ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి పాటుపడతానని నల్లగొండ ఇండిపెండెంట్ ఎంపీ అభ్యర్థి, రిటైర్డు ఐఏఎస్ ఆఫీసర్ చొల్లేటి ప్రభాకర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రయాణికులకు కరపత్రాలు అందజేసి మాట్లాడారు. తనకి టెలిఫోన్ గుర్తు కేటాయించారని, వచ్చే ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, నరేందర్, నాగయ్య, శామ్యూల్, వెంకటరమణ పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి

‘పది’ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



ఎల్. తనుష్క, ఐలాపురం, 10జీపీఏ



వాసుదేవ్, సూర్యాపేట, 10జీపీఏ



డి.అంకిత, ఐలాపురం, 10జీపీఏ



సాయికుమార్, 10జీపీఏ, తుంగతుర్తి



రమావత్ చంటి, 10జీపీఏ, తుంగతుర్తి



ఈరంటి శైలజ, 9.8జీపీఏ, నాగారం



దిర్శనపు పూజిత, 9.8జీపీఏ, నాగారం



జి.అభినయ, 10 జీపీఏ, నాగారం

ఆత్మకూర్(ఎస్) : పదవ తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థులు ముగ్గురు 9.7 జీపీఏ సాధించారు. మండల వ్యాప్తంగా 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు మోడల్ స్కూల్, కస్తూరిబా, మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల, నెమ్మికల్లు పీజేఎఫ్ పాఠశాలలతో కలిపి మండల వ్యాప్తంగా 93.04 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కాగా మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల విద్యార్థులు ముగ్గురు 9.7 జీపీఏ సాధించి మండలంలో ప్రథమ స్థానంలో ఉన్నారు.

న్యూ మిలీనియం విద్యార్థుల ప్రతిభ

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని న్యూ మిలీనియం పాఠశాలకు చెందిన విద్యార్థులు మంగళవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించారు. పరీక్షకు హాజరైన 25మంది విద్యార్థుల్లో నలుగురు 10జీపీఏ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బాల్తు లక్ష్మీశ్రీనివాస్ తెలిపారు. పాఠశాలకు చెందిన పి.సాధన 10జీపీఏ, ఎండీ జువారియ 10జీపీఏ, పి.ప్రశాంత్ 10జీపీఏ, ఎండీ.ముక్తార్ అహ్మద్ 10జీపీఏ సాధించినట్లు పేర్కొన్నారు.



సూర్యాపేట టౌన్: న్యూ మిలీనియం స్కూల్ విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

సృజన స్కూల్ విద్యార్థుల ప్రతిభ...

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని సృజన పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం ఎం.శ్రీనివాస రావ్, ఎం.రవికుమార్‌లు తెలిపారు. తొమ్మిది మంది విద్యార్థులు 10జీపీఏ సాధించినట్లు పేర్కొన్నారు.

తిరుమలగిరి మండలంలో..

తిరుమలగిరి : పదవ తరగతి ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని, 306 మంది పరీక్షలకు హాజరు కాగా 302 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, మండలంలో 98.69 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి ఐ.శాంతయ్య తెలిపారు. మంగళవారం ప్రకటించిన పది ఫలితాల్లో అనంతారం మోడల్ పాఠశాలలో 87 మంది విద్యార్థులకు గాను 87 మంది, కేజీబీవీలో 15 మందికి గాను 15 మంది, గుండెపురి పాఠశాలలో 12 మందికి గాను 12 మంది, వెలిశాల పాఠశాలలో 13కు 13, తాటిపాములలో 22 మందికి గాను 22 మంది, తొండ పాఠశాలలో 10 మందికి పది మంది ఉత్తీర్ణత సాధించారు. తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి.ప్రవళిక, ఆర్.యశ్వంత్, అనంతారం మోడల్ స్కూల్‌కు చెందిన ఎ.వర్షకు 9.7 జీపీఏతో ప్రథమ స్థానం పొందారు.

సత్తాచాటిన విద్యార్థులు

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మండలంలో 334 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరుకాగా వారిలో 330మంది విద్యార్థులు ఉత్తీర్ణులై, మండలంలో 98.80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్థానిక ఎంఈఓ బి.బాలునాయక్ తెలిపారు. నాగారం మండలంలోని పసునూర్ మోడల్‌స్కూల్ విద్యార్థులు జి.అభినయ 10/10, ఎం.శృతి 10/10, ఎస్‌కె.అస్లాతబసుం 9.7 జీపీఏ సాధించారు. అలాగే పసునూర్ జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన ఎం.మేఘన 9.8 జీపీఏ, నాగారం కేజీబీవీకి చెందిన వెన్నెల, శైలజ, పూజితలు 9.8 జీపీఏ, డి.కొత్తపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన సీహెచ్ సౌమ్యశ్రీ 9.5జీపీఏ, ఈటూరు జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన జె.శివమణి 9.5జీపీఏ, ఫణిగిరి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన జె.శృతి 9.5 జీపీఏ, బీసీ వెల్ఫేర్ బాలుర గురుకులం(ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్‌ఎస్) పాఠశాలకు చెందిన జె.రాకేష్ 9.5జీపీఏ, వర్ధమానుకోట జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన ఎం.శృతి 9.3 జీపీఏ, నాగారం జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన అక్షర 9.0 జీపీఏ సాధించారు. అలాగే మండలంలోని పసునూర్ మోడల్‌స్కూల్, కేజీబీవీ నాగారం, జెడ్పీహెచ్‌ఎస్ నాగారం, డి.కొత్తపల్లి, ఈటూరు పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.



మేఘన, 9.8 జీపీఏ పసునూరు



మొగుళ్ల శిరీష, నూతనకల్, 9.7 జీపీఏ



తేజసాయి, 9.7జీపీఏ ఆత్మకూర్(ఎస్)



బి.ప్రవళిక, 9.7 జీపీఏ తిరుమలగిరి



ఎ.వర్ష, 9.7 జీపీఏ అనంతారం



ధరావత్ తన్వి, 9.8 జీపీఏ, అనాజిపురం



అస్లాతబసుం, 9.7 జీపీఏ, నాగారం



బెల్లి వెన్నెల, 9.8 జీపీఏ, నాగారం

ప్రతిభ కనబర్చిన గురుకుల విద్యార్థులు

చివ్వెంల : పదో తరగతి ఫలితాల్లో గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఐలాపురం గ్రామ శివారులోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఎల్. తనుష్క 10/10, డి. అంకిత 10/10 జీపీఏ సాధించారు. అదే విధంగా సూర్యాపేట పట్టణంలోని జ్యోతిబాపూలే బాలుర పాఠశాలకు చెందిన వాసుదేవ్ 10/10 సాధించారు. దురాజ్‌పల్లి, తిమ్మాపురం, గుంజలూరు పాఠశాలలు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు.

తుంగతుర్తి : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తుంగతుర్తి మండలం 97.2 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ బోయిని లింగయ్య తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని 17 ప్రభుత్వ పాఠశాలలకు 11 పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 514 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 500 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఆయన చెప్పారు. వీరిలో ఇద్దరు విద్యార్థులు 10 జీపీఏ, మరో ఇద్దరు 9.8 జీపీఏ, మరో ఆరుగురు 9.7 జీపీఏ సాధించాలని ఆయన చెప్పారు.

98.91శాతం ఉత్తీర్ణత

నూతనకల్ : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో నూతనకల్ మండలంలోని వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మండలంలో 98.91శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ రాములు నాయక్ తెలిపారు. మండలంలో 369మంది పరీక్షలకు హాజరు కాగా 365మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.

మద్దిరాలలో 99.43శాతం ఉత్తీర్ణత

మద్దిరాల : మద్దిరాల మండలంలో మొత్తం 176 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 175 మంది ఉత్తీర్ణత సాధించారు. 99.43శాతం ఉత్తీర్ణత నమోదైంది. మద్దిరాల గురుకుల పాఠశాలకు చెందిన సుప్రజ 10జీపీఏ సాధించింది. కేజీబీవీకి చెందిన స్పందన, శ్రావ్యలు 9.8 జీపీఏ సాధించారు.

జాజిరెడ్డిగూడెం మండలంలో 100శాతం ఉత్తీర్ణత..

అర్వపల్లి : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో జాజిరెడ్డిగూడెం మండలం 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. మండలంలో 6 జెడ్పీహెచ్‌ఎస్‌లు, 1 కేజీబీవీ, 1 ఎస్సీ గురుకుల పాఠశాలలు ఉండగా అన్నిటిలోను వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. పర్సాయపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో 8 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. కొమ్మాలలో 18 మందికి అందరూ పాసయ్యారు. అలాగే కాసర్లపహాడ్ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏడుగురుకి ఏడుగురు, తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో 35మందికి 35 మంది, జాజిరెడ్డిగూడెంలో 19 మందికి 19 మంది, అర్వపల్లిలో 92 మందికి 92 మంది, అర్వపల్లి కేజీబీవీలో 48 మందికి 47 మంది బాలికలు, జాజిరెడ్డిగూడెం ఎస్సీగురుకుల బాలికల పాఠశాలలో 80 మందికి 80 మంది, అర్వపల్లిలో నడుస్తున్న నాగారం కేజీబీవీలో 47మందికి 47మంది విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ బి.బాలునాయక్ తెలిపారు. అలాగే అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన మేకల మహేశ్వరి, చెన్నబోయిన పల్లవి ఇద్దరు విద్యార్థినులు 10 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా వీరిని ఎంఈఓ బాలునాయక్, ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.నర్సయ్య అభినందించారు. నాగారం కేజీబీవీకి చెందిన బెల్లి వెన్నెల, ఈరంటి శైలజ, దిర్శనపు పూజిత 9.8 జీపీఏలు సాధించగా ఎస్‌ఓ ఎండీ. శిరీన్ వీరిని అభినందించారు.



మహేశ్వరి, 10జీపీఏ అర్వపల్లి



పల్లవి, 10జీపీఏ అర్వపల్లి

ప్రభుత్వ పాఠశాలలదే హవా

పెన్‌పహాడ్ : పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలను కనబర్చారు. మంగళవారం తెలిపిన ఫలితాల్లో మండలంలోని 7జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఆదర్శ పాఠశాల, బీసీ గురుకుల, కేజీబీవీలకు చెందిన విద్యార్థులు 99శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న మేకల అంజలి 10 జీపీఏ, మేకల జ్యోతిక 10జీపీఏ మార్కులు సాధించి మండల టాపర్‌లుగా నిలిచారు. అనాజిపురం ఆదర్శ పాఠశాలలో ధరావత్ తన్వి 9.8 జీపీఏ సాధించారు. మండలంలోని అనాజిపురం, అనంతారం, భక్తాళాపురం, చీదెళ్ల, గాజులమల్కాపురం, లింగాల, అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించారు.



మేకల అంజలి, 10జీపీఏ దోసపహాడ్



మేకల జ్యోతిక, 10జీపీఏ దోసపహాడ్

విద్యతోపాటు సంస్కారం నేర్పించాలి



శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడుతున్న కన్వీనర్లు

భానుపురి : విద్యార్థులకు బాల్యం నుంచే విద్యతోపాటు ఉత్తమ సంస్కారం, మానవతా విలువలు నేర్పించాలని ఆధ్యాత్మిక శిక్షణా తరగతుల కన్వీనర్లు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ కోరారు. మంగళవారం పట్టణంలోని భగవద్గీతా మందిరంలో దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బాలల ఆధ్యాత్మిక, వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో ఉన్నత విద్యాప్రమాణాలు పెరుగుతున్నప్పటికీ మానవతా విలువలు లోపిస్తున్నాయన్నారు. దానికి కారణం పాఠ్య పుస్తకాల్లో నైతిక విద్యకు సముచిత స్థానం కల్పించక పోవడమేనని తెలిపారు. మే 10వ తేదీ వరకు జరిగే ఈ శిక్షణా తరగతులకు తల్లితండ్రులు తమ చిన్నారులను పంపించి తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భగవద్గీతా మందిరం కార్యదర్శి మొరిశెట్టి రామ్మూర్తి, నాగవెల్లి దశరథ, రాగి భాస్కరాచారి, పర్వతం సంధ్యారాణి, గజ్జల వెంకట్ రెడ్డి, బైరు విజయకృష్ణ పాల్గొన్నారు.

చామలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



మాట్లాడుతున్న దిర్శనపు కృష్ణమూర్తి

అర్వపల్లి : భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకుడు దిర్శనపు కృష్ణమూర్తి కోరారు. మంగళవారం అర్వపల్లిలో ప్రచారం నిర్వహించిన అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే మందుల సామేల్ నాయకత్వంలో నియోజకవర్గం నుంచి చామలకు మంచి మెజార్టీ రానుందని చెప్పారు. ఆగస్టు 15 వరకు రూ. 2లక్షల రుణమాఫీ అమలు జరిగి తీరుతుందని తెలిపారు. చామలను లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు పంది సురేందర్, ఇమ్మడి సోమయ్య, కుంకుడుపాల రవీందర్, మల్లయ్య, అశోక్, మామిడి శ్రీను, ఇటికాల చిరంజీవి, పంది అనిల్, మాచర్ల రవి, ఉమేష్ పాల్గొన్నారు.

టపాకాయలు సీజ్

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలో గాంధీ చౌరస్తా సమీపంలోని అయ్యప్ప షాప్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన రూ. 5లక్షల విలువ చేసే టపాకాయలను సీజ్ చేసినట్లు పట్టణ సీఐ రాజశేఖర్ మంగళవారం తెలిపారు. షాపు యజమాని మురళీ ఎలాంటి అనుమతులు లేకుండా నిల్వ ఉంచడంతో అతడిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

అబద్ధాల కేసీఆర్‌ను తరిమేసిన ప్రజలు

పెన్‌పహాడ్ : మోసపూరిత వాగ్దానాలు, అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మోసగించిన కేసీఆర్‌ను ప్రజలు తరిమివేశారని మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. దేశ సంపద, వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పగించి పేద ప్రజల జీవితాలను ఆగం చేసిన చరిత్ర బీజేపీదేనన్నారు. ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీని రూ. 10లక్షలకు పెంచడం, 200యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగించే పేదలకు జీరో కరెంటు బిల్లు, రూ.500లకే గ్యాస్ అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని వారు కోరారు. ఆగస్టు 15వ తేదీలోపు రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేయడంతో పాటు నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించనున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు సర్వోత్తమ్‌రెడ్డి, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, శంకర్‌నాయక్, కొప్పుల వేణారెడ్డి, తూముల భుజంగరావు, పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మాజీ ఎంపీపీలు జ్యోతి, పద్మ, మాజీ జెడ్పీటీసీ పిన్నాని కోటేశ్వర రావు, తండు శ్రీనివాస్‌యాదవ్, బచ్చుపల్లి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం తుంగతుర్తిలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడిందని అన్నారు. గత నాలుగు నెలల కాలంలోనే రూ. 150 కోట్ల నిధులతో అభివృద్ధి చేశానని తెలిపారు. మండల కేంద్రంలో గురువారం జరిగే రోడ్డు షోలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణుల అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పీసీసీ సభ్యులు గుడిపాటి నర్సయ్య, పార్లమెంటరీ ఎన్నికల నియోజకవర్గ ఇన్‌చార్జ్ సామా అభిషేక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తిరమలప్రగడ కిషన్ రావు, పాలకుర్తి రాజయ్య, దొంగరి గోవర్ధన్, మజ్జి కృష్ణమూర్తి, పెద్దబోయిన అజయ్, రాంబాబు, వోరుగంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

సామూహిక జన్మదిన వేడుకలు

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మంగళవారం సామూహిక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ మాసంలో పుట్టినరోజు జరుపుకున్న జి.వెంకటనర్సయ్య, ఎం.త్యాగరాజు, చల్ల సత్యనారాయణ, కె.రత్నాచారి, వి.దయానంద్, చలసాని సత్యనారాయణ, వడ్డేటి వెంకటయ్యలను సంఘం అధ్యక్షుడు దండ శ్యామ్ సుందర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. అనంతరం మెమొంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షుడు వి.రాములు, కోశాధికారి జి.సోమయ్య, ప్రచార కార్యదర్శి బి.వీరయ్య, మహిళా కార్యదర్శి మేరి నిర్మల, ఏ.నరేందర్ రెడ్డి, కె.లింగారెడ్డి, పి.లచ్చిరెడ్డి, జి.అశోక్, పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.



సామూహిక జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న రిటైర్డు ఉద్యోగులు

చలివేంద్రం ప్రారంభం

అర్వపల్లి : వేసవిలో ఏర్పాటు చేసే చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తిమ్మాపురం మాజీ సర్పంచ్ పాలెల్లి సురేష్ కోరారు. మండల పరిధిలోని తిమ్మాపురం క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం సూర్యానాయక్‌తండాకు చెందిన అమ్మ ఒడి చిరునవ్వు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేస్తమా యూత్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో బొల్లం బాలరాజు, ఫౌండేషన్ అధ్యక్షుడు సాయిబాలాజీ, సైదులు, నాగులు, లింగస్వామి, రాజ్‌కుమార్, సంతోష్, వెంకటేష్, సుమన్, పవన్ పాల్గొన్నారు.

17 శాతంలోపు తేమ ఉండాలి



ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న ఏఈఓ

అర్వపల్లి : రైతులు ధాన్యంలో 17శాతంలోపు తేమ ఉండేలా చూసుకొని కేంద్రాలకు తెస్తే వెంటనే కాంటాలు అవుతాయని తిమ్మాపురం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నేరెళ్ల సత్యం చెప్పారు. మండల పరిధిలోని కోడూరు సెర్ప్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. 17 శాతం వరకు తేమ ఉన్న ధాన్యం కొనుగోలుకు సిఫారస్ చేశారు. ధాన్యాన్ని ఆరబెట్టి, శుభ్రంచేసి తేవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీఓఏ సరళ, లక్ష్మయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కోదాడ రూరల్ : పెరిక కులస్తుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని పెరిక కల్యాణ మండపంలో పురగిరిక్షత్రియ పెరిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. అందరం కలిసి కట్టుగా ఉంటే మన సమస్యలు సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన సేవలను గుర్తించి కార్పొరేషన్ పదవి ఇచ్చిందని, ప్రభుత్వ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు. కార్పొరేషన్ చైర్మన్ హోదాలో మొదటిసారిగా కోదాడకు వచ్చిన సందర్భంగా ఆయనకు స్థానిక పెరిక కులస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో పాటు నూతనంగా ఎన్నికైన కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావును సత్కరించారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా



మాట్లాడుతున్న బూర నర్సయ్యగౌడ్, పాల్గొన్న సంకినేని వెంకటేశ్వర్‌రావు, తదితరులు



అర్వపల్లిలో బీజేపీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న బూర నర్సయ్యగౌడ్

మద్దిరాల : భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపుతానని బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుమ్మడవెల్లి, కుక్కడం, గోరెంట్ల, పోలుమల్ల, చందుపట్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, జిల్లా కన్వీనర్ కాప రవికుమార్, జెడ్పీటీసీ కన్న సురాంభ వీరన్న, పార్టీ మండల అధ్యక్షుడు భూతం సాగర్, జలగం అచ్చయ్య గౌడ్, చామకూరి లింగయ్య, శిలివేరు వెంకన్న, బొమ్మెర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధి కోసం బీజేపీనే గెలిపించాలి

నూతనకల్ : దేశాభివృద్ధి కోసం పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థినే గెలిపించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ ప్రజలను కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, కో కన్వీనర్ కాప రవికుమార్, మల్లెపాక సాయిబాబా, మద్ది సంజీవరెడ్డి, మాదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, జక్కుల ఉప్పలయ్య, బత్తిని లింగయ్య, కప్పల సత్యం, బ్రహ్మాండ్లపల్లి మధు, బొల్క కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలి

తుంగతుర్తి : ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం వెలుగుపల్లి, కేశవపురం, మంచ్యాతండా, సూర్యాతండా, గానుగబండ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వివిద పార్టీలకు చెందిన సుమారు 300 మంది బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, బీజేపీ నాయకులు సంకినేని రవీందర్‌రావు, మహేందర్, సాయిబాబా, లింగయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన కొణతం వినయ్‌రెడ్డితో పాటు శాలిగౌరారం, ఇతర మండలాలకు చెందిన పలువురు వివిధ పార్టీల నుంచి మంగళవారం అర్వపల్లిలో బీజేపీలో చేరారు. వీరికి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు నల్లగుంట్ల నరేష్, పగిళ్ల శంకర్, బైరబోయిన నాగయ్య, జిన్నె అశ్విన్, మారపాక రాములు, దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానోత్సవం

నాగారం : నాగారం ఎంపీడీఓగా పనిచేస్తున్న గాలి శోభారాణి పదవీ విరమణ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అంకితభావంతో పనిచేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమెను కార్యాలయ సిబ్బంది శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ధారా శ్రీనివాస్, ఏపీఓ రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ చందన, ఏపీఎం శోభారాణి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ జి.శోభారాణి